# సింగిల్ పేజీ కథలు

# జాగృతి

**"పద్మజా, ఓ పద్మజా, ఎక్కడున్నా వోయ్" వాకిట్లోంచే పిలుస్తూ లోపలికి వచ్చాడు శ్రీనివాస్.**

**"నాన్నొచ్చాడోచ్" అంటూ పిల్లలిద్దరూ పరుగుపరుగున వెళ్లి కాళ్ళకు చుట్టేశారు.**

"ఇంట్లోనే వున్నారా మీరు, ఇంకా ఊరి ఉద్ధరింపునకు బయలుదేరలేదా" అంటూ చిన్నపిల్ల దీపికను ఎత్తుకున్నాడు.

"మరి నన్నో" అంటూ మారాం చేశాడు దీపిక కన్నా రెండేళ్ళు పెద్దవాడైన బృహత్. పెళ్లికాగానే హనీమూన్ కని ఊటీ వెళ్ళిన పద్మజా శ్రీనివాసులు తిరుగుప్రయాణంలో తమిళనాడులోని పుణ్యక్షేత్రాలన్నీ సందర్శించుకున్నారు.

తంజావూరులోని బృహదీశ్వరాలయం శీనూకెంతో నచ్చింది. అందుకనే ఆ సంవత్సరంలోనే పుట్టిన బాబుకు బృహత్ అని పేరు పెట్టుకున్నారు.

"నీవు వయసులోనే కాక పేరులో కూడా పెద్దవాడివేరా" అంటూ దీపికను ఎత్తుకునే బృహత్‌కు ముద్దిచ్చాడు శీను.

"ఇంతకూ అమ్మేది?"

"వంటింట్లో వుంది నాన్నా" కోరస్‌గా పలికారు పిల్లలు.

"మీ ఇద్దరివంతు అయిందిగదా ఇంక అమ్మను పలకరిద్దాం రండి" అంటూ వంటింట్లోకి దారితీశాడు.

"అమ్మను ఎత్తుకుంటావా, ముద్దు పెట్టుకుంటావా" ఎంతో సీరియస్‌గా అడిగాడు బృహత్.

"ఏమోయ్ ఏంకావాలో చెప్పు బృహత్ ఏదో ఛాయిస్ యిస్తున్నాడు"

"ఇంకా నయం, ఆ వెధవను మందలించాల్సింది పోయి, మీరూ మీ మాటలు. అందుకే వేలెడంత లేని వెధవకు కూడా ఆ మాటలే వచ్చాయ్"

"భలేదానివేనోయ్ ఇంతకీ వాడేమన్నాడని. మంచి ఛాయిసే ఇచ్చాడుకదా"

అంటూ పద్మజ బుగ్గమీద చిటికేసి,

"పోనీలే, రాత్రి వరకు టైం యిస్తున్నాను అప్పుడు చెబుదువుగానీ నీ ఛాయిస్ ఏమిటో"

పార్కుకు వెళ్దామని పిల్లల్ని తయారుచేసేసరికి కాఫీ కలుపుకొచ్చింది పద్మజ.

"ఏంటీ అదోలాగున్నావు. ఒంట్లో బాగాలేదా, ఏమైనా విశేషమా" అన్నాడు విశేషం అన్న పదాన్ని వత్తి పలుకుతూ.

"మీరూ మీజోకులూ, అసలే తలనొప్పితో చచ్చిపోతుంటేను"

"అరెరె. తలనొప్పిగా వుందా, ఆ మాట చెప్పవేం. ఇంద ఈ కాఫీ నువ్వు తీసుకో. ఇదుగో ఈ సారిడాన్ కూడా వేసుకుని పడుకో. వీళ్ళిద్దరూ బాగా విసిగించారా నిన్ను. ఉండు పిల్లను కాసేపలా పార్కులో తిప్పి తీసుకువస్తాను. నీవు హాయిగా స్నానం చేసి రెస్టు తీసుకో. నేను వచ్చిన తరువాత లైట్‌గా ఏ ఉప్మానో చేసుకుందాం"

"వదండి మా బంగారం బొమ్మలూ" అంటూ పిల్లలిద్దర్నీ తీసుకొని వెళ్లిపోయాడు శ్రీనివాస్.



అబ్బా ఇంక రెండు గంటలు విశ్రాంతి.

శ్రీనివాస్ అన్నట్టుగానే వెజిటబుల్ ఉప్మా చేసి కొద్దిగా అన్నం వండించి, పెరుగన్నమైనా తింటారులెమ్మని. పార్కు నుంచి రాగానే పిల్లల స్నానాలు, భోజనాలు అన్నీ తనే చూసుకున్నాడు శ్రీనివాస్. అసలు చిక్కంతా ఇప్పుడే అనుకుంది పద్మజ. రాత్రి అవుతుందంటేనే భయం తనకు. ఇంత అనురాగం చూపించే శ్రీనివాస్. ఎప్పుడూ ఏ విషయంలోనూ తనకేలోటూ చెయ్యని శ్రీనివాస్ నిద్రలో మాత్రం తెగ గురక పెడతాడు. అసలే లైట్ స్లీపర్ అయిన పద్మజకు రాత్రంతా నిద్రుండదు. అందుకే తెల్లవారి లేచినప్పటినుంచి చిరుబుర్రులు, తలనొప్పులు, విసుగు.

"నన్ను మాత్రం ఏం చెయ్యమంటావ్ పద్మజా, నేనేం కావాలని చేస్తున్నానా" అనే శీను మాటల్లోనూ నిజముంది.

ఎన్ని మందులు వాడాడో, ఎవరేది చెప్పినా తూ.చ తప్పకుండా చేసేవాడు. కడకు చిన్న సర్జరీ కూడా చేయించుకున్నాడు. కానీ లాభం లేకపోయింది. పద్మజ చెల్లెలు తులజ అమెరికాలో దొరుకుతుందని ఒక క్లిప్‌లాంటిదియేదో తెచ్చిచ్చింది. అది పెట్టుకుంటే గుఱకపెట్టరట అంటూ. ఎంతో బాధగా వున్నా అది పెట్టుకుని పడుకున్నాడు చాలా రోజులు. కానీ ప్రయోజనం శూన్యమే. నా ఖర్మ అనుకుంది పద్మజ. చేసేదేమీ లేక వాళ్లమ్మ నాన్నల దగ్గర గునిసింది పద్మజ. "అక్కకేమో ఎంచక్కా పెద్ద బిజినెస్‌మాన్ మా బావ, చెల్లెలికేమో అమెరికా సంబంధం. నాకే ఈ బడిపంతులు. పైగా ఈ గుఱక గుర్రం"

"నీ నోటికి హద్దు పద్దూ లేకుండా పోతోందే. బంగారంలాంటి శ్రీనివాసును అన్ని మాటలుంటున్నావు. అతనికి ఒక్క దురలవాటు లేదు. నిన్నేమో మహారాణిలాగా కాలు కిందపెడితే కరిగిపోతావన్నట్టు చూసుకుంటాడు. ఇంకా ఏం రోగమొచ్చిందాయి. గురక ఏదో పెద్ద విషయం అన్నట్టు మాట్లాడుతావు. మీ బావేదో పెద్ద బిజినెస్ మాను, మీ అక్క తెగ సుఖపడిపోతోంది అనుకుంటున్నావేమో నీవు. అక్కడ అది పడేపాట్లు నీకేం తెలుసు? ఇద్దరూ ఆడపిల్లలేనని దాన్ని సాధించని రోజు లేదట. అదేదో భరించలేని బాధైనట్లు రోజూ తాగుతాడట. ఏమైనా అంటే వాళ్లత్తగారి ఒత్తాసు. మగపిల్లవాణ్ణికని యివ్వలేని దానివి నోరు మూసుకోక సణుగుడు కూడానా అని. ఎవ్వరికీ చెప్పుకోలేక పిల్లలు వింటే వాళ్ల పసిమనసులు బాధపడతాయని తనలోతనే కుమిలిపోతోంది మీ అక్క. పైగా ఈ వెధవ టీవీ సీరియళ్లు చూసి ఎక్కడ రెండో పెళ్లి అంటాడోనని హడలి చస్తోంది అది. ఇంక నీ మరిది సంగతి. ఉండేది అమెరికానేగానీ ఒక్క పనికి సహాయం చెయ్యడట. 'ఇంజనీరునన్నా చేసుకున్నాను కాదు, ఇంట్లో పనితోపాటు బోలెడంత సంపాదించేది' అంటాడట. చెప్పుకొని ఏడ్చిందది. ఇక్కడ నీకో- పిల్లల చదువు, ఆడపాదడపా వంటతో పాటు అన్నీ శ్రీనివాసే చూస్తాడు. 'అది కాదండీ ఈ గడుగ్గాయిలు పద్మజను పాపం తెగ ఇబ్బంది పెట్టేస్తుంటారు, తను ఊరికే అలిసిపోతుంది' అంటూ నిన్ను గురించే నా దగ్గర ఎన్నో మార్లు బాధపడ్డాడు. అతని మంచితనాన్ని గుర్తించక నువ్వేమో నస పెడ్తూనే వుంటావు"

'అవును. అవన్నీ నిజమే. కానీ తనకుమాత్రం ఈ గురక వింటుంటే నిద్ర రాదే. నిద్రలేకుండా ఎలా. గురక, గురక. ఇదే పెద్ద అవరోధమైపోయింది నా జీవితంలో' అనుకున్నది ఎన్ని రాత్రులో.

తన ఆలోచనల్లో తనుంది పద్మజ. చైత ం లేకుండా హాస్పిటల్ పడక మీద వున్నాడు శ్రీనివాస్. ద్మజ కళ్ళలో నీళ్ళు ధారగా కారిపోతున్నాయి.

"ఎంత మంచివాడు శ్రీను. అమ్మ అంట ంటే తనను సముదాయించాలనే అంటుంది అను నేది గానీ, నిజంగా ఎంత మంచివాడు. తనకేం లో చేశాడు? ఎంత అనురాగాన్ని పంచి పెడతాడు. ె యి ఆరు సంవత్సరాలైనా ఇంకా తనను కొత్త పెళ్ళి ూతురులా గానే మురిపిస్తుంటాడు.

'భగవాన్ ఎట్లయినా ఆయనను కా డు స్వామీ బృహదీశ్వరా. నువ్వంటే ఎంత భక్తి ఆయ కు. నువ్వు భోళాశంకరుడివి. పైగా బృహదీశ్వరుడివి. త పెద్దవా డివి మరి నీ మనసు కూడా అంత పెద్దగ ే వుండాలి కదా స్వామీ, శ్రీనును ఎట్లయినా కాపాడు, ళ్ళీ నీ దర్శ నానికి వస్తాం' అంటూ మొక్కుకుంది.

'డాక్టర్లు, నర్సులు అందరూ వస్తున్నారు, చూస్తు న్నారు. కానీ ఏమీ చెప్పటంలేదు. తెలివి వస్తే వచ్చి చెప్పండి అం న్నారంతే. అది నిద్రా, లేక స్పృహ లేదా, ఏమిటో తనకే ు తెలియడం లేదు. ఆక్సిడెంటయి హాస్పి టల్లో వున్నాడ తెలియగానే, పిల్లల్ని పక్కింట్లో వదిలి తను పరుగెత్త కొచ్చింది. అమ్మా వాళ్ళను పిలిపించాలా, ఎంత సీరియ స్ ఇది. తనకేమో ఏమీ తెలియదు. డాక్టర్లూ ఏమీ చెప్పడం లేదు' విలవిలలాడిపోయింది పద్మజ.

• అప్పుడే ిరిగింది అది. ఏదో చిన్న శబ్దం. ఎవరైనా వస్తున్నారేమో ని వెను తిరిగి చూచింది. ఎవరూ లేరు. ఎవరికైనా తెల స్తేకదా రావడానికి. శీనూను వదిలి తను ఒక్కక్షణమైనా పక్కకు కదిలితేకదా ఎవరికైనా ఫోను చేయడానికైనా శబ్దం కొంచెం ఎక్కువైంది. పద్మజకు భయం పట్టు ంది. ఇదేమిటి దేవుడా అని మళ్ళీ బృహ దీశ్వరుణ్ణి తలుచుకుంది. వున్నట్టుండి పద్మజకు ఏదో అనుమానం వచ్చింది. ఈసారి చెవులు రిక్కించుకొని మరీ వినింది. అప్పుడు అర్థమైంది అది శీను గురకని. అప్పుడది గురకనిపించలేదు. ప్రభాత సమయంలో మ్రోగే గుడి గంటలా అనిపించింది. అది హాస్పిటల్ అని గానీ, శీను ముఖమంతా కట్లు వున్నాయనిగానీ, ఎవరైనా వస్తారేమోనన్న స్పృహ కూడా లేకుండా శీను ముఖ మంతా ముద్దులతో నింపేసింది.

ఈ గురకనేగా తను ఇన్నాళ్ళూ అసహ్యించుకుంది. మరి ఇప్పుడాగురకే తనకింత ఆనందానిస్తోందేమిటి "థాంక్యూ గురకా, థాంక్యూ. ఇంకెప్పుడూ నిన్ను విసు క్కోనేం" అంటూ కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ డాక్టర్ని పిలవడానికి పరిగెత్తింది పద్మజ.

**- విరూరు రుక్మిణి (హైదరాబాద్)**

# పాపం సుబ్బారావు

సుబ్బారావు అలసటగా ఇంట్లోకి అడుగుపె ట్టాడు. వాళ్ళావిడ ఎవరితోనో ఫోన్లో మా ాడుతోంది. గయ్యాళి అత్త నోరయినా క్షణంసేపు మూ ుడుతుందే మోకానీ, సుబ్బారావు ఇంట్లో ఫోను మాత్ర ఎప్పుడూ మ్రోగుతూనే వుంటుంది. లేకపోతే వాళ్ళావి యినా అవ తలి వైపు మ్రోగిస్తుంటుంది. మధ్యలో ఏమ ునా అడ్డం చెబితే సుబ్బారావుకి మ్రోగిపోతుంది. ఫోన్లో దో బాధాక రంగా మాట్లాడుతోంది. ఆ చెవినుండి ఈ ి కి రిసీవర్ మార్చిందంటే ఖచ్చితంగా ఇంకో అరగంట డుతుంది ఫోన్ పెట్టటానికి. అంటే ఫోన్ మా ఆవిడే ఎ కో చేసి వుంటుంది అనుకుంటూ, పోయిన ిరి వచ్చిన ఫోన్ బిల్లు తలుచుకొని ముచ్చెమట ు పోసి, మూర్ఛవచ్చినంత పనయింది సుబ రా వుకు. కానీ భార్యని ఏమీ అనలేని నిర్భాగ్య ి, పాపం సుబ్బారావు.

"ఏమిటి గర్భవతి అయిందా" ఫోన్లో ఆ దో ళనగా అడుగుతోంది భార్యామణి. ఉలిక్ ప డ్డాడు సుబ్బారావు.

'నాకు వయసులో వున్న మరదలు కు ా లేదే. ఎవరు గర్భవతి అయివుంటారబ్బా!' అ ు కుంటూ తలగోక్కున్నాడు సుబ్బారావు.

"ఎప్పుడు తెలిసింది ఈ విషయం" క గా రుగా అడుగుతోంది.

"నిన్ననే తెలిసిందా? ఇంతకీ దానికి కార ం ఎవరో తెలిసిందా?" ఏడుపుగొంతుతో అంది.

"అయ్యో తెలియలేదా" ఫోను పెట్టేసి ి ా రంగా కూర్చుంది. తన భార్యామణి ఇంత ెందరగా ఫోను పెట్టేసినందుకు ఎగిరి గెంతాలనిపించి ె సుబ్బా రావుకు. ఆనందాన్ని అదుపులో వుంచుకొని లోచనలో పడ్డాడు. అవును ఇంతసేపు తన భార్యామణి ిగబాధప డిపోతూ మాట్లాడింది. 'ఎవరు గర్భవతి అ ువుంటా రబ్బా?' ఏమీ అర్థంకాక మళ్ళీ బుర్ర గోక్కున్నా ు సుబ్బా రావు.

సుబ్బారా ు భార్యకి పిన్నతల్లి కూతురుంది. దాని జుట్టుకత్తిరింప , బొడ్డుకింద చీర, దాని వయ్యారాలు చూస్తుంటే ఒ ్ళు మండుతుంది సుబ్బారావుకు. సుంద రమ్మ అన్న ే రును సౌందర్యగా మార్చుకుని సౌంద ర్యలా ఫోజుల కొడుతుంటుంది. రెండు, మూడుసార్లు



సుబ్బారావుకు ూడా సైటు కొట్టబోయింది. బహుశా ఆ సుందరమ్మే ి ప్పుడు ఎవరి వల్లోనో పడి గర్భవతి అయ్యుందని ునసులోనే అనుకుంటూ "ఊరుకో జయా! గుండెను దిటవు చేసుకో. కష్టాలు మనషులకు కాకపోతే మాన లకు వస్తాయా? అన్నింటికీ ధైర్యం తెచ్చుకోవాలి" ే ాంతధోరణిలో చెప్పాడు.

"అది కాదండీ! గర్భానికి కారకుడెవరో తెరియా లంటే ఇంకా రెండు వారాలు పడుతుంది" విచారంగా అంది.

"ఏమిటి" అర్థంకాక అయోమయంగా అడిగాడు.

"అతనెవరో మనకు ఇంకా రెండు వారాల వరకూ తెలియదు""అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవు" ఏమీ అర్థంకాక అడిగాడు.

"మరి మన టీవీ రిపేరు అయి వచ్చేది రెండు వారాల తరువాతే కదా" ముక్కు చీదుకుంటూ అంది.

"అంటే" బిక్కచచ్చిపోయి వున్నాడు సుబ్బారావు.

"అవునండీ రాత్రి టీవీలో ఎనిమిది గంట లకు వచ్చే 'ప్రేమిస్తే పిచ్చి కుదురుతుంది' అనే సీరియల్లో హీరోయిన్ గర్భవతి అయిందట" చెప్పింది. గతుక్కుమన్నాడు సుబ్బారావు. 'ఆ దిక్కుమాలిన సీరియల్ గురించా ఇంతసేపూ జరిగిన సంభాషణ. హతవిధీ! ఇన్నాళ్ళూ టీవీ వుంటే కరెంటుఖర్చు అనుకుంటే ఇప్పుడు టీవీ లేకపోతే అదనంగా ఫోన్ ఖర్చు' తలబాదుకు న్నాడు సుబ్బారావు.

హీరోయిన్ సంక్రాంతి గొబ్బెమ్మను తయా రుచేసి ముగ్గులో పెట్టడానికి ఒక వారం రోజులు సాగదీసిన, ఆ సీరియల్ గురించా తన భార్య ఇంతలా బాధపడేది. తన భార్యమీద వచ్చిన కోప మంతా జాలిరూపంలో మారిపోయింది. భార్య దగ్గరకు వెళ్ళి "ఊరుకో జయా బాధపడకు. నువ్వు అనుకున్నట్లు ఆ హీరోయిన్ను గర్భవ తిని చేసినవాడు రెండువారాలు కాదు కదా, రెండు సంవత్సరాలైనా మనకు తెలియదు. అలా సాగు తూనే వుంటుంది ఆ సీరియల్. ఇది చూస్తే మనకు పిచ్చిపట్టకుండా వుంటే అంతే చాలు" అంటూ లోపలికి కదిలాడు పాపం సుబ్బారావు.

**- ఎస్.కె.నన్ని (శ్రీకాళహస్తి)**